

# మామ్మగారి కథ

లలిత ఒంటరిగా ఎప్పుడూ ప్రయాణం చెయ్యలేదు. అందునా అంత దూర ప్రయాణం. ఆసారైనా తప్పనిసరిగా బయలుదేరిందే కాని లేకపోతే మరో పది రోజులు పోయేక భర్తతోపాటే ఆ పెళ్ళి వేళకి వెళ్ళి ఉండేది. తనకి ఢిల్లీ ట్రాన్స్‌ఫర్ అయిన దగ్గరనుండీ అన్నగారు లలితని అక్కడికి రమ్మని ఎన్నోసార్లు ఆహ్వానించేడు. రాలేదని వదినగారు

ారా లాడింది. వూరు విడిచి ఎక్కడికి ళ్ళలన్నా లలిత భర్త సూర్యారావుకి వు దొరకదు. వాళ్ళ కంపెనీవాళ్ళు కేది కోరినా లేదు, కాదు అనకుండా స్తారు కాని సెలవు మాట వచ్చేసరికి వులకి తాళంపెట్టి కూర్చుంటారు. లలి త ఢిల్లీ చూడాలనీ, అన్నగారితో, వదిన గా తో సరదాగా పది రోజులపాటు గడిపి రా లనీ ఎంత కోరికగా వున్నా పిల్లలతో ఒంటరిగా ప్రయాణం చేసే ధైర్యం లేక ఆ ఆలోచన విరమించుకుంది.

ంతో కాలంగా వాయిదా పడిన ప్రయాణం ఆసారి ఇంక తప్పలేదు. పెద మేనగోడలు హైమకి పెళ్ళి సంబంధం కుదిరింది. ఢిల్లీలోనే పెళ్ళి చెయ్యడానికి నిశ్చయించేరు. ఆడపిల్ల పెళ్ళి, చూసుకోవలసినవి చేసుకోవలసినవి ఎన్నో ఉంటాయి. ఈ మధ్య మీ వదిన ఆరోగ్యం

"మనిషికి ఎప్పుడూ మంచే జరగడం కూడా ఒక చెడ్డగానే పరిణ మిస్తుంది ఒక్కోసారి. తాను తిన్న ఎదురు దెబ్బలను వడుపుగా పూల హారాలుగా మార్చుకొని ఒకో మెట్టూ పైకెళ్ళే మనుషులూ ఉంటారు. పరదన పోయినా, వ్యాపారికి ఏదో లాభం ఉండే తీరుతుందంటారు అందుకే కాబోలు!"

## ద్వివేదుల విశాలాక్షి

ఏమంత బాగా లేదు. నువ్వు ఆ సంపది పదిహేను రోజులు ముందుగా నా రాక పోతే పూరుకునేది లేదు. బావగారికి సెలవు లేకపోతే ఆయన పెళ్ళి సమయానికి వస్తారు—అంటూ నిష్ఠూరంగా ఉత్తరం రాసేరు అన్నగారు.

"ఈ నెలలో నాకు సెలవు దొరకడం కష్టం. నువ్వయినా వెళ్ళకపోతే బాగుం డదు. మీవాళ్ళు నొచ్చుకుంటారు. బైలు దేరు" అన్నాడు సుర్యారావు. హాయిగా ఫస్టు క్లాసులో ప్రయాణం చెయ్యడానికి అంత భయపడ్డం ఏమిటి? ఇక్కడ నేను రైలులో ఎక్కిస్తాను. అక్కడ మీ అన్న స్టేషనుకు వచ్చి దింపుతాడు. అసలు నా ఆడ వాళ్ళు ఊళ్ళు రాజ్యాలు ఏలుతుండే ఈ రోజుల్లో ఇంకా మొగుడు వెంట లేక పోతే ఇల్లు కదలలేననడం ఏమిటి? ఎవ రయినా వింటే నవ్విపోతారు అంటూ ఉత్సాహపరిచేడు.

ఒంటరిగా వెళ్ళడం అన్నది ఎలాగా తప్పదు కాబట్టి ఆ వెళ్ళేదేదో అన్నగారు కోరినట్లు కొంచెం ముందుగా వెళితే మాటయినా దక్కుతుందని ఆ రోజు ప్రయాణం పెట్టుకుంది లలిత. తీరా ఆమె బైలుదేరడానికి నిర్ణయించుకున్న రోజునే సూర్యారావుకి ఆఫీసు పని మీద బెంగు ళూరు వెళ్ళవలసి వచ్చింది. నువ్వేం కంగారు పడకు. నేను వెళ్ళి పోడల్ని, పిల్లల్ని రైలెక్కించి వస్తానని తండ్రి భరోసా ఇచ్చేక అతడు ఊరికి వెళ్ళి పోయేడు.

అనుకున్న సమయానికి ఇంటినుండి పిల్లలతో, సామాన్లతో బయలుదేరి రైల్లో పడ్డమే లలిత ప్రాణానికి సముద్రలోక యాత్ర చేసినంత పనయింది. అందునా ఆ ముసలాయన చాదస్తం ఒకటి. అది పెట్టేవా ఇది పెట్టేవా అంటూ మూట ఏదీ, ఈ పెట్టేదీ అంటూ రైలు కదిలే వరకు ఒకటే ఊదరపెట్టి చంపేసేరు.

తనూ, పిల్లలు సామాన్లు అంతా నవ్యంగా పెట్టెలోకి చేరడమయింది అన్న నమ్మకం కుదిరేక తోటి ప్రయాణీకులు ఎవరా అని పరిశీలనగా చూసింది లలిత. ఎదురుగా ఉన్న బెర్తు మీద ఇద్దరు ఆడ వాళ్ళు కూర్చున్నారు. ఒకావిడ నల్లగా వత్తరిగా నలభై పైబడ్డ మనిషిలా ఉంది. రెండో ఆమె బహుశా ఆమె కూతురయి ఉంటుంది. చాయ కాస్త మెరుగ్గా ఉంది మినహా పోలికలన్నీ అలాగే వున్నాయి. వయసు ఇరవై లోపు. కట్టూ బొట్టూ చూస్తే అట్టే చదువుకున్న పిల్లలా లేదు.

"ఏ వూరు వెళుతున్నారు?" తన వైపు చూస్తున్న ఆ పిల్లని అడిగింది లలిత.

ఆ పిల్ల తల్లివయిపు చూసింది. లలిత ప్రశ్నకి ఆవిడ జవాబు చెప్పింది.

కూతుర్ని అత్తవారింట దింపి రావడానికి వెళుతున్నది. వాళ్ళ సహాయం బెజవాడ వరకే ఉంటుంది.


"ఆలోపుగా ఎవరయినా ప్రయాణీకులు ఎక్కితే సరేసరి. లేకపోతే గార్డుతో చెప్పి ఇంకో పెట్టెలోకి మారిపో. పిల్లలతో ఒంటరిగా మాత్రం ప్రయాణం చెయ్యకు" లలిత మామగారు హెచ్చరించేరు.

"అలాగే" అంది లలిత. రైళ్ళలో టిక్కెట్లు దొరకడమే కష్టంగా ఉండే ఈ రోజుల్లో బెర్తులు ఖాళీగా ఉండిపోవడ మేమిటి? ఎవరో ఒకరు ఎక్కనే ఎక్కు తారు అని మనసులో అనుకొంటూ.

రెండు నిముషాల్లో రైలు కదలబో తుందనగా ఇంకో ఆడావిడ ఆలసటతో వగరుస్తూ పరుగుతో వచ్చి పెట్టెలోకి ఎక్కింది. ఆవిడ దగ్గర చిన్న చేతి సంచి తప్ప పెద్దగా సామానేం ఉన్నట్టు లేదు. కట్టూ బొట్టూ చూస్తే పెమిలియన్‌లా ఉంది. తెలుగు బాగా మాట్లాడుతోంది. కాని ఉచ్చారణలో ఏదో ఉత్తరాది యాస ఉన్నట్టుంది. ముఖం చూడ్డానికి వయసు మీరిన మనిషిలా లేదు. తల మాత్రం బాగా నెరసిపోయింది.

ఆ మనిషిని ఎక్కడో చూసినట్లు పరి చయమైన ముఖంలా అనిపించింది లలితకి. కాసేపు నిదానంగా చూసి, ఎక్కడ చూసి ఉంటుందా? అని ఆలోచించింది. అంతలో గుర్తు వచ్చింది. ఎప్పుడో, ఎక్కడో చూడ్డం కాదు. కొంచెంసేపు కిందట ప్లాటు ఫారం మీద చూసింది ఆవిడని. మనిషి ముఖానికి కట్టూ బొట్టుకి సరిగా పొంతనం కుదరకపోవడంచేత ఏదో కొత్తగా అని పించి ఆమె రెండు మూడుసార్లు తన ముందు నుంచి వెళుతున్నప్పుడు పరిశీ లనగా చూడ్డం జరిగింది. అప్పుడు ఆమె వెంట యింకో కుర్రాడు వున్నాడు. సూటు బూటులో నీటుగా డ్రస్సయి ఉన్నాడు. వయసు పాతిక లోపు వుంటుంది. అంత చేరువగా కలసి తిరగడంతో కొడుకేమో అనుకుంది. కాని ఇప్పుడు దగ్గర నుండి చూస్తుంటే తల పండినా ఈమె కంత వయసులో వున్న కొడుకు ఉంటాడా? అని పించింది లలితకి. పోలికలు కూడ ఏమం తగా లేవు. బహుశ తమ్ముడో లేక ఏ బంధువో అయివుండొచ్చు అనుకుంది.

రైలు ఆవలి ప్లాటుఫారం దాటబో తుంటే ఆ కుర్రాడు పరుగు పరుగునవచ్చి కిటికీలోంచి ఒక తాళాల గుత్తి ఆమెకి అందించేడు. మెల్లగా ఏదో అంటూ లలిత వైపు చూసేడు. ఆమె లలిత వైపు చూస్తూ "చూసమ్మా! నా తెలివి ఇంటికి పోతూ తాళాలన్నీ ఇక్కడ మరచి వెళుతు న్నాను" అంది ఆ గుత్తిని తన పైట కొంగుకి ముడి వేసుకుంటూ.




ఆ గుత్తిలో చిన్నా పెద్దా పాతిక ద ా తాళాలున్నాయి. అవన్నీ ఉపయోగపడే త పెద్ద ఇల్లు వారికుందో, లేక అయి ని కానివీ తాళాలు రింగుకి తగుల్చుకి పూర్వకాలపు బెంగాలీ ఆడవాళ్ళ ా కొంగుకి కట్టుకోడం ఆవిడకి ముచ్చటో - అనుకుంది లలిత.

"ఎందాకా వెళుతున్నారు?" ల త మాట కలిపింది.

ఆవిడ స్నేహపూర్వకంగా చి న నవ్వు నవ్వుతూ "నా ప్రయాణాల గురి చి ఇంక అడగకమ్మా! లంకమేత, గో రి పాత, అన్నట్లు నా బ్రతుకులో సగం ా ప్రయాణాల్లో గడచిపోవలసిందే! మా కి ఢిల్లీలో వుద్యోగం. పిల్లలంతా ఇటు పు ఉన్నారు. ఒకడు మద్రాసులో, ఇంక కు హైదరాబాదులో, పెద్దవాడు వాల్తేర ో అమ్మాయి శ్రీకాకుళంలో ఉంటో ు. ఎవరికి ఏ చిన్న అవసరంపడ్డా, "వెం నే అమ్మని పంపించండి" అంటూ ట లి గ్రాం కొట్టి పారేస్తారు. వాళ్ళకేంపోయి ది రెండు రూపాయల డబ్బులతో చెల్లు. ని ఇంత దూరాభారం ఆడదాన్ని ఒంట ా ప్రయాణం చెయ్యడం అంటే మాట ? ఇప్పుడిప్పుడు అలవాటు పడ్డాను ని మొదట్లో హడలి చచ్చేదాన్ననుకో. " అంటూ ఆవిడ తన ప్రయాణాల ముచ్ ్లు వాటిలో ఎదురైన సాధక బాధక ు, తోటి ప్రయాణీకుల సహాయాలు, ా కథల్లా చెప్పుకుపోసాగింది.

ఫరవాలేదు. ఈ మామ్మగారు ల్లీ వరకు సాయం ఉంటారన్న నమ్మకం మనసులో కలిగేక, లలితకు కూడా బెంగ తీరి, మనసు కుదుటపడి తన ప్రయాణ వివరాలన్నీ తనూ చెప్పింది. "ఎప్పుడూ ఇంత దూరం ఇలా ఒంటరిగా ప్రయాణం చెయ్యలేదండీ! తెగించి బైలుదేరేనేకాని ఆ ఢిల్లీ ఎలా చేర్తానురా దేముడా అని భయపడి చస్తున్నాననుకోండి. 'మీ అన్నయ్యకి టెలిగ్రాం ఇచ్చేను. అతను తప్పక స్టేషనుకి వస్తాడు' అంటూ ఆయన ధైర్యం చెప్పేరనుకోండి. అయినా ఈ పోస్టువాళ్ళని నమ్మమని ఎవరు చెప్పేరు? పక్కనున్న ఊరుకి చేరడానికి పదేళ్ళు, పన్నెండేళ్ళు ప్రయాణం చేసిన ఉత్తరాల కథలు పేపర్లలో చూస్తుంటాం కదా! భాషయినా తెలిసి చావదు. ఏకారణంగా నయినా అన్నయ్య స్టేషనుకి రాకపోతే!"

"ఇంక అలాంటి భయాలేం పెట్టుకో కమ్మా! మీ అన్నయ్య స్టేషన్‌కి వస్తే సరేసరి. లేకపోతే నిన్ను పిల్లల్నిక్షేమంగా మీ ఇంటికి చేర్చే పూచీ నాది. నీ దగ్గర ఎడ్రసు ఉందన్నావు కదా. ఇంక కంగారు దేనికి? నిన్ను క్షేమంగా ఇల్లు చేర్చేక నేను మా ఇంటికి పోతాను. సరేనా?" అని ఆవిడ ఎంతో ధైర్యం చెప్పింది.

ఆవిడ పేరు రాజమ్మ. అయేందుకు తెలుగువాళ్ళే అయినా చాలా కాలంగా వాళ్ళ ఇంటివాళ్ళు మద్రాసులో స్థిరపడి పోయేరు. రాజమ్మ పుట్టింది మద్రాసులో. చిన్నతనంలోనే తల్లి పోవడంవల్ల పెరి పెద్దది కావడం నాగపూర్‌లో మేనమామ ఇంట. ఆ వెనుక భర్త వుద్యోగరీత్యా దేశం నాలుగు మూలలా తిరిగి ప్రస్తుతం పది పన్నెండేళ్ళుగా ఢిల్లీలో వుంటున్నది. ఆమె తెలుగు ఉచ్చారణ అదోలా ఉండ డానికి ఇలా చాలా చోట్ల తిరుగుతుండ డమే కారణం అయి ఉంటుందనుకుంది లలిత.

కొంతసేపు ఆమె వంక చూస్తూ ఆమె మాటలు వింటుంటే మొదట్లో అని పించినట్లు వింతగా తోచలేదు ఆమె రూపు రేఖలు. సన్నగా నాజూగ్గా ఉన్న ఆ వంటి మీద కంచివరం పట్టుచీరా, లేతగా కని పించే ఆ ముఖానికి పాత పావలా సైజులో వున్న గుండ్రటి కుంకుమ బొట్టూ అంతా సరిగా అమరినట్లే అనిపించింది. రాజమ్మ పెద్దకొడుకు వయసు ముప్పయి ఏళ్ళని తెలిసేక పండిన జుట్టు కూడా వింతగా అనిపించలేదు.

రాజమ్మ బండిలో కాలు పెట్టేక ఎదుట ఉన్న ఆ తల్లీ కూతుళ్ళ విషయమే మరచిపోయింది లలిత. కారణం వారట్టే కల్పించుకుని మాట్లాడే మనుషుల్లా కని పించలేదు. రెండోది వారి సహాయం తనకి ప్రయాణం పొడుక్కీ ఉండేది కాదు. దానికి తగినట్లే రాజమ్మ కలుపుగోలైన మనిషి. లలిత పిల్లల బాధ్యత తనంత తానుగా మీద వేసుకుని ఆమెకి సగంబెడద తగ్గిం చింది. 'నే వాళ్ళని చూస్తాలే. కావాలంటే నువ్వు కొంచెం సేపు నడుం వాల్చు" అనో, రెండు రోజుల ప్రయాణం స్నానం లేకుండా ఎలా వుంటావు? వెళ్ళి నీళ్ళు పోసుకురా పిల్లల్ని నేను సముదాయిస్తాను అనో అంటూండేది. పిల్లలు కూడా ఆ కొద్ది సేపట్లోనే రాజమ్మకి చేరికయై "మామ్మ.... మామ్మ" అంటూ ఆమె ఒడిలో కూర్చుని కథలు కబుర్లు చెప్పమని వేధించడం మొదలు పెట్టేరు.


ఆమె వాళ్ళ కంగాళీ అంతా భరించడమే కాకుండా రైలు ఆగిన ప్రతి స్టేషనులోనూ ఏదో ఒకటి వాళ్ళకి కొనిపెట్టేది. 'సరిగ్గా మా పెద్దాడి పిల్లలు ఇలాగే ఉంటారు. ఈ ఈడు వాళ్ళే, నేను వాళ్ళ ఇంట్లో ఉన్నన్ని రోజులు "మామ్మ మామ్మ" అని

నన్ను పట్టుకు వదలరనుకో, వాళ్ళు నాతో అలా చనువుగా ఉండడం వాళ్ళ అమ్మకి ఇష్టం ఉండదు. "ఏం పెట్టాలా పొయ్యాలా? తీపి తీపి కబుర్లేకదా" అంటుంది నాకు వినబడేలా. వాళ్ళ పుట్టింటి వారైతే బాగా డబ్బున్న వాళ్ళు. కోడలు తల్లి వచ్చిందంటే బుట్టలు కొద్ది పళ్ళు. పెట్టెల కొద్ది బొమ్మలు పిల్లలకి తెచ్చి పెడుతుందట. నేనేం పెట్టగలను చెప్పమ్మా? ఢిల్లీ వంటి మహానగరంలో ఎంత తెచ్చుకొన్న తిండికీ బట్టకీ చాలదు. కోలేదేవి రైలు ఛార్జీలు పోసుకొని ప్రయాణాలే చేస్తానా, ఈవిడకీ పిల్లలకీ కానుకలే తెస్తానా, అయినా చెట్టంత కొడుకును పెంచి తన చేతుల్లో పెట్టేను. చాలదూ? ఇంకా ఇది పెట్టలేదు. అది పెట్టలేదు అంటూ వణుగడం దేనికి?"

"కొంతరి తత్వమే అంత మామ్మగారు వస్తువులవేముంది? డబ్బు పడేస్తే బజార్లో దొరుకుతాయి. మీ వంటి పెద్దవాళ్ళ ప్రేమ అభిమానాలు, సహాయం ఎలా వస్తాయి చెప్పండి. బాలింత చూలింత అయినప్పుడు ఇంట్లో పెద్ద దిక్కులేక మగవాళ్ళు చేసుకొంటుంటే చూడలేక నానా బాధ పడ్తున్నాననుకోండి. నాక్కాని మీ వంటి అత్తగారుంటేనా? కళ్ళ కద్దుకొని ఇంట్లో ఉంచుకొందును." అంది లలిత.

లలిత ఆమాట ఏదో ముఖప్రీతి కోసం అనలేదు. రాజమ్మని చూస్తుంటే, వాళ్ళ ఇంటి విషయాలు వింటూంటే నిజంగా ఆమె పట్ల తనకి పూజ్య భావం కలిగింది. ఇంత మంచి మనిషిని పట్టుకొని ఆ పెద్ద కోడలు నిర్లక్ష్యంగా అలా మాట్లాడం, ఆ కొడుకు వినీ వినట్లు పట్టించుకోకుండా ఊరుకోడం లలితకి నచ్చలేదు. "ఈ కాలం పిల్లలే అంతండి. పెద్దా చిన్నా మంచీ మర్యాదా అన్నది బొత్తిగా లేకుండా పోతున్నది" అంది అక్కడికి తనే పూర్వ కాలానికి చెందిన మనిషిలా.

"కాలానిదేముందమ్మా మనిషి మనసులో ఉంది కాని. నువ్వు ఈ కాలం పిల్లవు కావూ? నేనెవరో నా సంగతి ఏమిటో తెలియకముందే "మామ్మగారూ" అంటూ నోరారా ఎంత మర్యాదగా పలకరించేవు. నిన్ను చూస్తుంటే నాకేమని




స్తున్నాదో తెలుసునా? ఎన్ని ఊళ్ళు తిరి నా మా మూడో వాడికి నీలాంటి మ్మాయి దొరికితే తెచ్చి పెళ్ళిచేసి, మా రు రిటైరు అయిపోయేక వాళ్ళ దగ్గర డిపోదామని...."

రైలు తన మానాన తను ప్రయాణి ంటే లలిత రాజమ్మల మధ్య మాట, ంచీ కష్టం సుఖం-అలా చాలా సేపటి రకు సాగిపోయింది. ఆ రాత్రి తమతో టు ఆవిడ భోజనానికి కూడా లలితే బ్బు యిచ్చింది. ఆమె పర్స్‌లోంచి డబ్బు స్తుంటే కన్నార్పకుండా అటే చూసిన జమ్మ బేరర్ అటు వెళ్ళగానే "అమ్మాయి మో అనుకొన్నాను కానీ నీకు నిజంగా యాణం చెయ్యడం తెలియదు, ఎవరైనా ంత సొమ్ము అలా పర్సులో పెట్టుకొం రా? దారి ఖర్చులకు ఏదో పాతికో పరకో రవుంచుకుని మిగతాది పెట్టెలో పెట్టెయి. ందాక నువ్వు అందులోంచి డబ్బు స్తుంటే ఆ బేరర్ గాడి కళ్ళన్నీ ఆ స్సమీదే ఉన్నాయి. ఏ వేళకి ఎవరికి ఏ ద్ధి పుడుతుందో ఎవరు చెప్పగలరు?" ంది.

రాజమ్మ సలహా మీద తన మెడలో న్న నెక్లెసు పిల్లల మెడలో ఉన్న గొలు సు ఇంకా చిన్నా చితకా బంగారు వస్తు వు అన్నీ తీసి పెట్టెలో భద్రపరచింది త.

ఆరాత్రి ప్రయాణం ఎటువంటి చికాకులు లేకుండా సుఖంగానే జరిగిపోయింది. ఆ తల్లి కూతుళ్ళు విజయవాడలో దిగిపోయేక ఒక అమ్మాయి అబ్బాయి పెట్టెలోకి ఎక్కేరు. వాళ్ళు నూతన దంపతుల్లా ఉన్నారు. పెట్టెలో తాముకాక మరో ఇద్దరు ప్రయాణీకులు ఉన్నారన్న ధ్యాసే వారికి ఉన్నట్లులేదు. ఏదో గుసగుస లాడుకొంటు ఉండడం కిసకిస నవ్వుకొంటుండడం వాళ్ళ లోకంలో వాళ్ళున్నారు.

వాళ్ళు ఎవరు? ఎంత దూరం వెళ్తారు? వంటి విషయాలు లలిత పట్టించుకోలేదు. తన పక్కన కానిఅంత రాజమ్మ భరోసా ఉన్నాక ఎవరు ఎక్కడ ఎక్కినా, దిగినా, అసలు కంపార్టుమెంటులో ఇంకొకరు ఉన్నా లేకున్నా తనకి ఫరవాలేదనుకుంది. ఏ సహాయానికైనా ఎన్నో ప్రయాణాలుచేసి ఆరితేరిన రాజమ్మ ఉంది. ఇంక ఎవరెలా పోతే తనకేం అనుకుంది.

లలితకి పిల్లలకి పాలో నీళ్ళో ఏం కావలసి వచ్చినా రాజమ్మ తను స్వయంగా రైలుదిగి వెళ్ళి పట్టుకొచ్చేది. అలా కొన్న వాటికి ఒకటి రెండుసార్లు లలిత డబ్బు లిస్తే రాజమ్మ పుచ్చుకోలేదు. నా మనమలకి కొనిపెట్టుకోడంలేదూ? వాళ్ళు అలాటి వాళ్ళే అంది.

రైలు ప్రయాణాల్లో ఏర్పడే పరిచయాలు, స్నేహాలు తమాషాగా ఉంటాయి. కలిసి ప్రయాణించిన ఆ కాస్త సమయం

లోనే ఆప్తులైపోయినట్లు కష్టం సుఖం చెప్పుకుంటారు. కొందరు ఎదుటి వారి కష్టాలకి నిజంగానే కరగిపోయి కన్నీరు కారుస్తారు. కాని, ఆ ఆత్మీయతా, సానుభూతీ కదులుతున్న ఆ రైల్లో ఉన్నంత సేపే. రైలు గమ్యస్థానం చేరి ప్లాటుఫారం మీద కాలుమోపేక ఎవరికి వారే. వెనుతిరిగి మాట వరసకైనా వెళుతున్నామని చెప్పకుండా వెళ్ళిపోతారు చాలమంది.

రాజమ్మతో ఏర్పడిన తన పరిచయం అలా ముగిసిపోకూడదనుకొంది లలిత. ఈ రోజుల్లో ఇటువంటి పరోపకార బుద్ధి, మంచి మనసు ఉన్న మనుషులే అరుదు. అటువంటి వ్యక్తుల్తో ఏర్పడే స్నేహాన్ని అజాగ్రత్తగా వదులుకోకూడదు. అవకాశం ఉన్నంత మేర్కి అలవర్చుకోవాలి. అభివృద్ధిపర్చుకోవాలి-అనుకుంది. ఆ అభిప్రాయంతోటే ఢిల్లీలో రాజమ్మ ఇంటి అడ్రసు అడిగి రాసుకొంది. మద్రాసులో తమ ఇంటి అడ్రసు ఆమెకిచ్చింది. తను ఢిల్లీ వదలి వచ్చేలోగా తప్పకుండా ఒకసారి వారింటికి వస్తానని మాటిచ్చింది. ఆవిడ మద్రాసు ఎప్పుడు వచ్చినా తమ ఇంటికి రావాలనీ, కేవలం రావడమే కాక ఒకటి రెండు రోజులు అవకాశాన్ని బట్టి తమతో గడపాలనీ కోరింది. "అయ్యో అంతకంటేనా తల్లీ, ఈ రోజుల్లో ఇంత అభిమానంగా ఇంటికి రమ్మని పిలిచేవాళ్లెలా వస్తారు? తప్పకుండా వస్తాను" అంటూ లలిత స్నేహ బుద్ధికి మంచికీ మరోసారి ముచ్చట పడింది రాజమ్మ. ఆ వరుసలోనే తన కోడళ్ళ కెవరికీ అటువంటి మంచి మనసు లేనందుకు మరో మారు బాధ పడింది.

ఒళ్ళు చెమటపట్టి చీదరగా ఉంటే నిద్ర పోతున్న పిల్లల్ని కాస్త చూస్తూ ఉండమని రాజమ్మతో చెప్పి స్నానంచేసి రావడానికి బాత్‌రూంకి వెళ్ళింది లలిత. ఆమె స్నానం ఇంకా పూర్తి కాకముందే ఏదో స్టేషనులో రైలు ఆగింది. పని ముగించుకొని బయటకొచ్చి చూస్తే ఏదో పెద్ద స్టేషనే. ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు, అమ్మకందార్లు-బాగా రద్దీగా ఉంది ప్లాటు ఫారం అంతా ఇదే స్టేషనా అని చూస్తుంటే 'నాగపూర్' అన్న బోర్డు కన్పించింది.

రాజమ్మ ధర్మమా అని సగానికి పైగా ప్రయాణం సుఖంగా జరిగిపోయింది అనుకుంది లలిత కంపార్టుమెంటులోకి వస్తూ. పిల్లలిద్దరూ ఇంకా అలాగే నిద్రపోతున్నారు. రాజమ్మ మాత్రం సీటులోలేదు. ఏపండో కాయో కొనుక్కురావడానికి కిందికి దిగి వెళ్ళి ఉంటుందనుకొంది. విడివిన బట్టలు మడత పెట్టి సంచిలో పెడుతుంటే రైల్లో చదువుకోడానికి ముందు రోజు కొనుక్కున్న పత్రికలు కన్పించేయి. రాజమ్మ మాటలు సందడిలో వాటి మాటే మరచిపోయింది లలిత. అవి కంట పడగానే తను వదలకుండా వారం వారం చదివే సీరియల్స్ గుర్తుకొచ్చాయి. ఇప్పుడు చదవకపోతే ఇంక అన్నగారింటికి వెళ్లేక ఆ పెళ్ళి సందట్లో అసలు చదవడానికే వీలుపడదు. గబగబ పేజీలు తిప్పి వాటిలో మునిగిపోయింది. అలా ఎంతసేపు ఆ కల్పనా కథల్లో కూరుకు పోయిందో రైలు బైలు దేరబోతూ వేసిన కూతతో ఈ లోకంలోకి వచ్చింది. పుస్తకంలోంచి బయట పడేసరికి లలితకి రాజమ్మ గుర్తుకి వచ్చింది. అయ్యో ఇంకా ఆవిడ రాలేదేమిటి? రైలు కదలిపోతోంటే, ఇంతసేపు ఎక్కడ ఉండిపోయింది-అనుకొంది.

లలిత ఆ మాట అనుకొంటుండగానే ఎదుటి బెంచీమీద కూర్చునే అమ్మాయి ప్లాస్టిక్ బుట్టనిండా నాగపూర్ ఆరెంజ్‌లు కొనుక్కొని లోపలికి వచ్చింది. ఏదో చెప్పడానికి నాందిగా "ఆవిడ మీ చుట్టమనుకుంటాను" అంది.

"కాదు. తెలిసినావిడ" అంది లలిత. ఆ తెలియడం కూడా ఈ ప్రయాణంలోనే అని చెప్పలేదు. రాజమ్మతో ఏర్పడ్డ పరిచయం కొద్ది గంటలకాలమేఅయినా ఎన్నో ఏళ్ళుగా తెలిసి ఉన్నంతటి ఆత్మీయతా, సాన్నిహిత్యం ఆమెతో ఏర్పడిపోయింది.

"ఆవిడ కోసం ఎవరో కుర్రాడువచ్చేటు కంగారుపడ్తూ ఆవిడ దిగి వెళ్ళిపోయింది. అనుకోకుండా ఇలా మధ్యలో దిగి వెళ్ళిపోడమయిందని మీతో చెప్పమంది." అంటూ ఆ కాస్త మాట అంది తన పనిలో తాను మునిగిపోయింది ఆ అమ్మాయి.

లలిత ఆ పిల్ల మాటల్ని నమ్మలేకపోయింది. నాగపూర్‌లో రైలు చాలసేపు ఆగుతుంది. అనుకోని విధంగా మధ్యలో అలా దిగిపోవలసి వచ్చినా తను బాత్‌రూంలోంచి బైటకి వచ్చే వరకు ఆగి, తనతో చెప్పి వెళ్ళ వచ్చుకదా? ఆవిడ ఏం చెప్పిందో, ఈపిల్ల ఏం వినిపించుకొందో?

మద్రాసులో లాగే ఏ క్షణంలోనైనా రాజమ్మ పరుగుతో వచ్చి కంపార్టుమెంటులో ప్రత్యక్షం కావచ్చనే భావించింది లలిత. రైలు కదలి బైలు దేరుతున్నా రాజమ్మ రాలేదు. ఆమె తనతో చెప్పా చెయ్యకుండా అలాదిగి వెళ్ళిపోయినందుకు లలిత మనసుకి కష్టం కలిగింది. రాజమ్మ తత్వం అటువంటిదికాదు. మరెందుకిలా చేసిందో అర్థంకాలేదు. రైలు ప్లాటుఫారం దాటిపోతున్నా లలిత కళ్ళు ఇంకా రాజమ్మ కోసం చూస్తూనే ఉన్నాయి. పొరపాటున వేళ చూసుకోక ఏ పళ్ళ దుకాణం దగ్గరైనా బేరం ఆడుతూ ఉండిపోయిందేమోనని.

ప్లాటుఫారం చిట్టచివరగా చెట్టుకింద రాజమ్మ కన్పించింది. "మామ్మగారూ" అంటూ తప్పట్లు కొట్టి పిలవబోయింది లలిత. ఆమె రాజమ్మలాంటి మనిషికాని, రాజమ్మకాదు. కట్టూ బొట్టూ రూపులంతా అలాగే ఉన్నా ఆమె రాజమ్మకాదు. రాజమ్మది పండు జుత్తు ముచ్చట ముడి ఈమె జుత్తు నల్లగా ఉంది. ఎదైనా బుజాలు దిగకుండా ఉంది. ఒక చేతిలో హేండ్‌బ్యాగ్ ఇంకో చేతిలో సిగరెట్టు రాజమ్మ ముఖానికి ఆ పండు జుత్తు ఎలా నప్పలేదో ఈమె కట్టుబొట్టుకి చేతిలో సిగరెట్టు, కత్తిరింపు జుత్తు అలాగేనప్పలేదు.

లలిత అలా పరిశీలనగా ముందుకి వంగి చూడ్డం గమనించిన ఎదుటి బెంచీమీద అమ్మాయి "సరిగ్గా ఆవిడలాగే ఉంది కదూ?" అంది. అంతలోనే అది "గదిగో ఆ అబ్బాయే ఆవిడ కోసంవచ్చింది" 'అంది.

రైలు వేగం అందుకుంది. కదుల్తున్న రైల్లోంచి క్షణకాలం అతడివంక చూసింది లలిత ఆ కుర్రాడు మద్రాసు ప్లాటుఫారం

మీద రాజమ్మతో తిరిగిన కుర్రాడిలా పించేడు. అతడు తన రెండో కొడు చెప్పింది రాజమ్మ. ఈ రైలులో కొ కూడా వస్తున్నట్లు ఆవిడ చెప్పలేదు. ఇది ఎలా సాధ్యపడింది? ఆ పి అక్కడే ఉండిపోయేదుకదా? అనుకొ

అర్ధాంతరంగా రాజమ్మ అలా పోవడంతో లలిత కథ మళ్ళా మొ కొచ్చింది. ఢిల్లీ స్టేషనులో అన్న రాకపోతే ఏం చెయ్యడం? ఎలా ఇల్లు డం అన్న బెంగ పట్టుకుంది బెంగతో మిగిలిన ప్రయాణం అ అయోమయంగానే సాగిపోయింది. ఎక్క ఎవరు ఎక్కుతున్నారు? ఎవరు తున్నారు. అన్నది పట్టించుకోకుండా ఇద్దరు పిల్లల్ని పక్కన పెట్టుకునిసా మలు చూసుకుంటూ క్షణమో యుగం గడువు కొచ్చింది.

లలిత అదృష్టం బాగుంది. న్యూ స్టేషనులో రైలు ఇంకా తిన్నగా ఆ ముందే అన్నగారి ముఖం కంటపడి మనసులోంచి కొండంత బరువు దిగిపో వట్లనిపించింది. "అన్నయ్యా" అం ఉత్సాహంగా చేయి ఊపుతూ పెట్టింది.

చాలా కాలం తరువాత కలుసుకు అన్నా చెల్లెలు, దారి పొడుగునా ఏవే విషయాలు ఉత్సాహంగా చెప్పుకుంట ఉన్నారు. స్నానం పానం అయికా తెలిసిన వస్తాక ఇంటి విషయాలు, భ రాలేకపోవడానికి కారణాలు తన ప్రయా విపరాలు ఒకటొకటిగా చెప్పుకొచ్చి లలిత. అలా విషయాలన్నీ వివరం చెప్తుంటే నాగపూర్ వరకు సాయ వచ్చిన రాజమ్మ సంగతి మాటల్ల వచ్చింది.

"మనిషిని పోలిన మనుషులుంటా కథల్లో చదవడం సినిమాల్లో చూ తప్పితే ఇంతవరకూ అటువంటిసంఘ నా అనుభవంలోకి రాలేదు" అంది.

"రండర్రా పిల్లల్లారా! అత్తయ్యా మ కథ చెప్తున్నాది" అంటూ కేకపెట్టిందిహై.

"కథకాదే మేనగోడలా! కళ్ళతోచూ విషయం" అంటూ మద్రాసులో రాజ రైలెక్కింది మొదలుకొని నాగపూర్ రైలులో రాజమ్మ పోలికనున్న బాబ్డ్ హెయిర్ పిల్లని చూసే దాకా జరిగిన సంగతులన్నీ వివరంగా చెప్పింది.

అంతా, విని "నిజం?" అంటూ ఆశ్చర్యపోయింది వదినగారు.

"నిజం కాక కథలు, కాకరకాయలు కల్పించి చెప్పడానికి నేను రచయిత్రిని కాను" అంది లలిత.

"ఎందుకైనా మంచిది నీ పెట్టె ఒకసారి తెరచి, పెట్టుకున్న వస్తువులన్నీ సరిగ్గా ఉన్నాయో లేవో చూసుకో. ఈ మధ్య ఆడ దొంగల ముఠా ఒకటి ఇలా రైళ్ళలో బస్సుల్లో ప్రయాణిస్తూ అందిన కాడికి లంకించుకొని పోతున్నారుట" అన్నాడు మేనల్లుడు గోపి.

"ఛా ఛా ఆవిడ అలాంటి మనిషి కాదురా, పెద్దావిడ, నలుగురు పిల్లల తల్లి" అంది లలిత. రాజమ్మ అటువంటి మనిషి అనుకోడానికే ఆమెకి మనసొప్పలేదు.

మరి కాస్సేపు వదినగారితో ఆ కబురు ఈ కబురూ చెపుతూ గడిపి, తను మేన గోడలికి పెళ్ళి సమయంలో బహుమానంగా ఇవ్వడానికి ప్రత్యేకంగా ఆర్డరిచ్చి చేయించిన నల్లపూసల నెక్లెసు చూపించాలని పెట్టె తెరిచింది. బట్టలన్నీ సర్దినవి సర్దినట్టే ఉన్నాయి. బట్టలపై పెట్టిన రాజమ్మ ఎడ్రసు కాగితం భద్రంగా అలాగే ఉంది. కాని ఆ బట్టల కిందనే పెట్టిన నగల పెట్టె, పక్కగా పెట్టిన సొమ్ము ఉన్న కవరు మాత్రం లేవు. ఒకటికి పది సార్లు పెట్టెలో బట్టలన్నీ కిందా మీదాచేసినా కాని వస్తువులు అందులో కన్పించలేదు.

మతిపోయిన దానిలా రెండు చేతులతో తలపట్టుకుని పెట్టె ముందు కూల బడింది లలిత.

"మనిషిని పోలిన మనిషి కథ అత్తయ్యకి ఇప్పటికైనా అర్ధమయిందనుకుంటాను" అన్నాడు గోపి.

"అంటే...." అంది లలిత అయోమయంగా చూస్తూ.

"అంటే లేదు....కొంటే లేదు— అదే అసలు కథ. ఆ బాబ్డ్ హెయిర్ అమ్మాయి తలకో విగ్ తగుల్చుకుని ముసలి వేషంతో మామ్మగారిలా నిన్ను బుట్టలో వేసుకొని తన పని కాస్తా చల్లగా చక్క బెట్టుకు దిగిపోయింది."

"నిజం?" ఈసారి ఆశ్చర్యపోవడం లలిత వంతైంది.

"కల్పించి కథలు చెప్పడానికి నేను రచయితనుకాను" చురుకుపాలు కాస్త జాస్తిగా ఉన్న మేనల్లుడు అత్త మాట అత్తకి అప్పజెప్పేడు.

"ఆవిడ సొమ్ము పోయి ఆవిడ బాధ పడ్తుంటే నీ ఎత్తి లేడుపులేమిటిరా?"

వదినగారు కీచుమని కూకవేసింది.

"ఆడ, మగ పదిమందికి పైగా ఉన్న ఒక దొంగల ముఠాని నిన్న నాగపూర్ స్టేషనులో పట్టుకున్నారుట. నీ అదృష్టం బాగుంటే అందులో మీ "మామ్మగారు" ఉండొచ్చు." అన్నారు అన్నగారు పోలీసు రిపోర్టు ఇవ్వడానికి టెలిఫోన్ నెంబర్ డయల్ చేస్తూ.

* * *

తాజాకలం — ఆనాడు ఆ విధంగా కంచికి వెళ్ళిన లలిత ఢిల్లీ ప్రయాణం కథ గురించి ఇటీవల పత్రికల్లో కొన్ని వార్తలు వచ్చేయి. వాటి గురించి పాఠకులకు చెప్ప కుండా కథ ముగిసిపోయిందంటే అటు మామ్మగారికీ, ఇటు లలితకు కూడా న్యాయం చేసినట్లు అవదు.

ఇంక, ఆ వార్తల వివరాలేమనగా— లలిత ఆనాటి ప్రయాణంలో పోగొట్టుకున్న నగలు, సొమ్మూ దొరక్కపోయినా ఆ అనుభవంతో ఒక మాంచి కథరాసి ఒకానొక ప్రముఖ వారపత్రిక నిర్వహించే కథల పోటీకి పంపగా ఆ కథకి ప్రథమ బహుమతి వచ్చిందనీ, ఆ ఉత్సాహంతో ఆ ఊపులోనే ఎన్నో కథలు, మరెన్నో సీరియల్ నవలలు రాసి పారేసి అచిర కాలంలోనే 'ఆంధ్రుల అభిమాన రచయిత్రి' అన్న పేరు తెచ్చుకొందనీ— తన గౌరవార్థం పురప్రముఖులు జరుపుతున్న ఒక సన్మాన సభలో, తను ఇలా రచయిత్రి కావడానికి కారకురాలైన మామ్మగారి కథ సరదాగా చెపుతూ, ఇటీవల విడుదలైన "దొంగలున్నారు జాగ్రత్త" అనే తన నవలను "మామ్మగారికి" అంకితమిచ్చినట్లు ఆమె చెప్పగానే సభలో ఒక్కసారిగా కరతాళ ధ్వనులు మిన్నుముట్టేయనీ-ఆ వార్తల సారాంశం. *